30న మెగా జాబ్ మేళా

అబిడ్స్, జనవరి 27: నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో ఈ నెల 30వ తేదీన నాంపల్లి రెడ్ రోజ్ ప్యాలెస్‌లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్ ఖాన్ ఇంజినీర్ అన్నారు. ఆర్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఆర్‌ఆర్ మార్ట్ సహకారంతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన వారికి వివిధ కంపెనీలకు చెందిన హెచ్‌ఆర్‌లు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దాదాపు 70 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, ఆసక్తి కలిగిన వారు 837 4315052 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

వికాస సమితి కృషి అభినందనీయం



అవినీతి నిర్మూలన కోసం సమాచార హక్కు చట్టాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న వికాస సమితి కృషి అభినందనీయమని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమాచార హక్కు వికాస సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్‌ను వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాధవ కృష్ణారెడ్డి అధ్యక్షతన ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, కాచం సత్యనారాయణ, డాక్టర్ యార్రమాధవ కృష్ణారెడ్డితో కలిసి ఆవిష్కరించారు.

– రవీంద్రభారతి, జనవరి 27

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

నారాయణగూడలోని రెడ్డి మహిళా కళాశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి మహిళా కళాశాల మధ్య పర్యావరణ పరిరక్షణకు అంకితమైన ఎంఓయూ ఒప్పంద కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య జి.సుదర్శన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. పర్యావరణం బాధ్యత యువతదేనని అన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఓయూ ప్రొఫెసర్ జి.గోపాల్‌రెడ్డి, పర్యావరణ వేత్త ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ రజని, సింధూరి పాల్గొన్నారు.

– కాచిగూడ, జనవరి 27

వీల్‌చైర్ అందజేత

రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, రాష్ట్ర దివ్యాంగుల కో ఆపరేటీవ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం. వీరయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫెరోజ్‌ఖాన్ ఆదేశాల మేరకు దివ్యాంగురాలికి వీల్ చైర్‌ను అందజేశారు. నరేశ్, సురేశ్, కె.రవితేజ తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

క్యాంపు కార్యాలయం వద్ద లబ్ధిదారులకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జనవరి 27 : ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. సోమవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 26 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ.8.95లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై పలు దవాఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

అంబర్‌పేట, జనవరి 27 : నల్లకుంట డివిజన్ శంకరమఠం కూరగాయల మార్కెట్ రోడ్డులో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం ప్రజావాణిలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిసి విన్నవించారు. ఈ మేరకు అసోసియేషన్ సలహాదారుడు డి.రామాకృష్ణారావు, అధ్యక్షుడు వి.మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి డి.మోహన్‌నాయుడు, సలహాదారులు డా.జయసూర్య, కార్యనిర్వాహక కార్యదర్శి వీరయ్య, కోశాధికారి పి.శ్రీనివాసరావు, భవానీశంకర్, అశ్విన్, కిరణ్ తదితరులు ట్రాఫిక్ సమస్యపై చర్చించారు. కూరగాయల మార్కెట్ రోడ్డు దాదాపుగా 50, 60 ఫీట్ల వెడల్పుతో ఉందని, కొంత కాలం నుంచి రోడ్డులో కొన్ని చోట్ల 25 ఫీట్లకు, 30 ఫీట్లకు తగ్గిపోయిందని చెప్పారు. కూరగాయల వ్యాపారస్తులు బండ్లను పూర్తిగా రోడ్ల మీద పెడుతున్నారని, ఇదివరకు ఒక బండి ఉన్నచోట ఇప్పుడు రెండు, మూడు వరుసల్లో బండ్లు పెట్టడంతో సమస్య అధికమవుతుందని తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రభుత్వం చేపట్టబోయే నామినేటెడ్‌పదవుల్లో పాతనగర కాంగ్రెస్ నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్‌ను కలిసి అభ్యర్థించామని బహదూర్‌పుర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పులిపాటి రాజేశ్‌కుమార్ తెలిపారు. సోమవారం గాంధీ భవన్‌లో బొమ్మ మహేశ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ పాతనగర నాయకులకు సైతం తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాజేశ్‌కుమార్ తెలిపారు.

– చార్మినార్, జనవరి 27

తైక్వాండో పోటీల్లో అంబర్‌పేట విద్యార్థుల సత్తా

బెంగళూరులో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో విజేతలుగా నిలిచిన అంబర్‌పేట విద్యార్థులకు మెడల్స్ అందజేస్తున్న నిర్వాహకులు

గోల్నాక, జనవరి 27 : జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో అంబర్‌పేట కవితా తైక్వాండో అకాడమీకి చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. గత ఆది, సోమవారం రెండు రోజుల పాటు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో నిర్వహించిన 7వ విఫా కప్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో అంబర్‌పేట శ్రీనివాసపురం కవితా తైక్వాండో అకాడమీకి చెందిన విద్యార్థులు పాల్గొనగా అందులో పుమ్సీ, క్యోరిగి విభాగాల్లో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొని 21 గోల్డ్, 12 సిల్వర్, 34 కాంస్యం పథకాలు సాధించారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నిర్వాహకులు మాస్టర్ రవి మెడల్స్ అందజేయడంతో పాటు అకాడమీ శిక్షకురాలు మాస్టర్ బి.కవిత, మేనేజర్ శ్రీకాంత్‌కు బెస్ట్ టీం అవార్డు అందజేసి అభినందించారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జపాన్ కరాటే అసోషియేషన్ ఆఫ్ ఇండియా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీలలో బండ్లగూడ సన్‌సిటీకి చెందిన బాలలు అత్యుత్తమ ప్రతిభతో పతకాల పంట పండించారు. కరాటే మాస్టర్లు క్రిస్టఫర్, పెద్దకత్తుల హరికృష్ణల స్టూడెంట్స్ జాతీయ స్థాయిలో 7 మెడల్స్‌ను సాధించారు. బండ్లగూడ జాగీర్ సన్‌సిటీకి చెందిన నిత్య, నయోని, శ్రీకాంత్, వర్షా, సుఖాంక్ష, శ్రీనిధి మూడు బంగారు,1 వెండి, 3 కాంస్య పతకాలు సాధించారు. అదే విధంగా కె. సుఖాంక్ష, కె.అవిఖ, ఎం.లాస్య లు అంతర్జాతీయ పోటీలలో బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించారు.

– మెహిదీపట్నం, జనవరి 27

కాళీమాత ఆలయంలో గవర్నర్ పూజలు

కాళీమాత ఆలయంలో నిర్వహించిన పూజాల్లో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

చార్మినార్, జనవరి 27 : తెలంగాణ సమాజ ఉన్నతి కోసం బెంగాలి ప్రజలు ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. బెంగాలి స్వర్ణశిల్పి వివేకానంద సమితి ఆధ్వర్యంలో నిర్మించిన కాళీమాత ఆలయ 5వ వార్షిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్‌తోపాటు ఆలయాన్ని సందర్శించిన గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో వేద పండితులు స్వాగతం పలికారు. గవర్నన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తరువాత బెంగాలి ప్రజలు మరింత స్వేచ్ఛగా వారి వ్యాపారాలు కొనసాగిస్తున్నారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వరుణ్‌బృంద తదితరులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు జ్ఞాపికలను అందించి సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందించారు.

జితేందర్‌రెడ్డికి సన్మానం

జితేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న న్యాయవాదులు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జనవరి 27 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు జితేందర్‌రెడ్డిని నాంపల్లి క్రిమినల్ కోర్టుల బార్ అసోసియేషన్, న్యాయవాదులు సోమవారం సన్మానించారు. 36 ఏండ్లుగా న్యాయవాద వృత్తిలో నిర్విరామంగా సేవలందించారని కొనియాడారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాది వృత్తిలో ఆటంకాలను అధిగమిస్తూ నాంపల్లి క్రిమినల్ కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ప్రస్తుతం బార్ కౌన్సిల్ సభ్యుడిగా బాధ్యతల్ని నిర్వహించేందుకు తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. అధ్యక్షుడు రాజ్యవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గోకుల్, మాజీ సంయుక్త కార్యదర్శి చౌహాన్, సీనియర్ న్యాయవాదులు రమణగౌడ్, ఆనంద్‌గౌడ్, డి.అనంతరఘు పాల్గొన్నారు.

నరేంద్రనగర్‌లో త్వరలో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తాం

అంబర్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సోమవారం డివిజన్ లోని నరేంద్రగనగర్‌లో ఆయన పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. రహదారి పూర్తిగా దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఫిర్యాదు చేయగా .. త్వరలోనే కొత్తగా సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేటర్ వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

– గోల్నాక, జనవరి 27

విశ్రాంత ఉద్యోగుల మహా సభను విజయవంతం చేయాలి

ఎంజీబీఎస్‌లో మాట్లాడుతున్న పూస నరసింహ, డోలక్ కృష్ణ

అబిడ్స్, జనవరి 27 : ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రెహమాన్ సోఫి, ప్రధాన కార్యదర్శి బీవీ కోటయ్య ఆధ్వర్యంలో మంగళవారం జరిగే 11వ వార్షిక మహా సభను విజయవంతం చేయాలని హైదరాబాద్ రీజియన్ అధ్యక్షుడు పూస నరసింహ, డోలక్ కృష్ణ కోరారు. సోమవారం గౌలిగూడలోని ఎంజీబీఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. హయత్‌నగర్‌లోని బొమ్మిడి నాగిరెడ్డి గార్డెన్స్‌లో జరిగే మహా సభకు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుయాస్కి గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ముద్దగోని రాంమోహన్‌గౌడ్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, హైదరాబాద్ సిటీ రీజియన్ గౌరవ అధ్యక్షుడు బొప్పిడి మల్లారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ఆర్ స్వామి, కలీముల్లా, ఈ ఆది రెడ్డి, కేపీ రావు, ఎం.కె. రెడ్డి, వై విద్యాసాగర్ రావు, బి. రామచంద్ర గౌడ్, యూసుఫ్, ఎం. కె. రెడ్డి, ఎస్.కె. యూసుఫ్, సుబ్బారావు, కమల్ ప్రసాద్, బీఎల్ నారాయణ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

సేవా భావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని న్యూ ఇందిరానగర్ శ్రీ సాయి గణేశ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బోగ స్వామి అన్నారు. గోల్నాకకు చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి అకాల మరణం పొందాడు. దీంతో సత్యనారాయణ కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు ఒక నెలకు సరిపడ నిత్యావసర సరుకులను అసోసియేషన్ ప్రతినిధులు అందజేశారు. అసోసియేషన్ చైర్మన్ పాక స్వామి, ప్రతినిధులు లక్ష్మీనారాయణ, రాజు, రవికుమార్, వెంకట్‌రెడ్డి, నరసింహ, శ్రీను, ముడారి శ్రీనివాస్, వినోద్‌కుమార్‌చారి, సురేశ్, సుకేశ్, అంబాదాస్, రాకేశ్, పి.రమేశ్, పాల్గొన్నారు.

– కాచిగూడ, జనవరి 27

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి

సీఎన్ శ్రీనివాస్‌యాదవ్, చింతల రవీందర్ యాదవ్ లను సన్మానిస్తున్న కార్వాన్ యాదవ సంఘం ప్రతినిధులు

కార్వాన్, జనవరి 27: యాదవులు విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించాలని పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జి.ఎన్. శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షుడు బోడి అశోక్‌కుమార్ యాదవ్ అధ్వర్యంలో ఇటీవల పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా నియమితులైన జి.ఎన్. శ్రీనివాస్ యాదవ్‌ను, అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ అధ్యక్షుడిగా నియమితులైన చింతల రవీందర్ యాదవ్ లను సన్మానించారు. అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్‌యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్‌యాదవ్, శ్రీక్రిష్ణ యాదవసేవా సమితి తెలంగాణ అధ్యక్షుడు కాటం నర్సింహయాదవ్, కార్వాన్ డివిజన్ కార్పొరేటర్ ఎం. స్వామియాదవ్, కార్వాన్ కన్వీనర్ గజ్జి మల్లేశ్‌యాదవ్, గ్రేటర్ యాదవ యువజన విభాగం అధ్యక్షుడు గొర్ల యశ్వంత్‌రాజ్‌యాదవ్, కార్వాన్ యాదవ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి

ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలు అందించాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. గోల్కొండ జలమండలి మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన సాయిరెడ్డి సోమవారం టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఆఫీసర్ బి.నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు

– మెహిదీపట్నం, జనవరి 27

రోడ్డు భద్రతా మాసోత్సవాలు

మెహిదీపట్నం, జనవరి 27: కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండలో ఉన్న ప్రభుత్వపాఠశాలలో సోమవారం మెహిదీపట్నం పశ్చిమ మండలం ఆర్టీవో ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ సి.శ్రీనివాస్‌రావు విద్యార్థులకు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ భద్రతలపై పలు అంశాలను వివరించారు. ఎఎంవీఐలు అఖిల, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చెప్పల్‌బజార్, వీరన్నగుట్ట, నింబోలి అడ్డా తదితర ప్రాంతాల్లో కొన్ని రోజులుగా స్ట్రీట్‌లైట్లు వెలగడంలేదని స్థానికులు ఫిర్యాదు చేయడంతో సోమవారం ఆయా ప్రాంతాల్లో కాచిగూడ కార్పొరేటర్ ఉమ పర్యటించి స్ట్రీట్‌లైట్ల సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా కాచిగూడ పోలీస్‌స్టేషన్ సమీపంలో నూతన హైమాస్ట్ లైట్ల స్తంభాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, అడ్మిన్ ఎస్సై సుభాష్, కన్నె రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

– కాచిగూడ, జనవరి 27

నుమాయిష్‌లో ఆధార్ కేంద్రం ఏర్పాటు

అబిడ్స్, జనవరి 27: నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న నుమాయిష్‌లో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గాంధీ దర్శన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కె. నిరంజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, ప్రతి నిత్యం ఉదయం పదకొండు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు ఉంటుందని, ఈ అవకాశాన్ని సందర్శకులు వినియోగించుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు ఆదిత్య మార్గం, హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

సంఘసేవకుడు మృతి

గోషామహల్ నియోజకవర్గానికి చెందిన ప్ర ముఖ సంఘ సేవకుడు ఎల్. హనుమంతరావు అ నారోగ్యంతో మృతి చెందారు. ఆల పురుశోత్తంరావుతోపాటు పలు పార్టీలకు చెందిన నాయకులు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

– అబిడ్స్, జనవరి 27

తప్పుడు వాగ్దానాలతో కాంగ్రెస్ మోసం

గౌలిగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, జనవరి 27: ఎన్నికలకు ముందు అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, సొంత ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటికి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయకుండా ప్రజలను మోసం చేసిందని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. సోమవారం గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ 13 నెలలు గడిచినా పేదలకు ఒక్క ఇంటిని కూడా మంజూరు చేయలేదని ధ్వజమెత్తారు. పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు లక్షలాది ఇండ్లను నిర్మించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తమ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని గొప్పలు చెప్పుకోవాడినికే ముఖ్యమంత్రి, మంత్రులు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గోషామహల్ నియోజకవర్గంలో వేలాది మందికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లను నిర్మించి లాటరీ పద్ధతిన ఇండ్లను మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్ ముదిరాజ్, మహేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు కవిత్వంలో అగ్రగణ్యులు పోకూరి కాశీప్రత్యవధానులు

కాశీప్రత్యవధానుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 27: తెలుగు కవిత్వంలో పోకూరి కాశీప్రత్యవధానులు మొదటి వరుసలో నిలుస్తారని వక్తలు కొనియాడారు. నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సమావేశమందిరంలో గద్వాల్ సంస్థాన మాజీ ఆస్థానకవి కవి, కవి సింహ పోకూరి కాశీప్రత్యవధానుల 133వ జయంతిని పోకూరి కాశీపతి అవధాన సాహిత్య పీఠం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కాశీపతి అవధాని సాహిత్య పీఠం వ్యవస్థాపకులు గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు ప్రచురణకర్తగా ప్రముఖ సాహితీవేత్తలు పులుకూరి చంద్రప్రకాశ్, కొల్లోజు కనకాచారి, కొండపి వెంకటగణేశ్‌బాబు సంపాదకత్వంలో వెలువడిన కాశీపతి అవధానుల రచన దశాక్షరి శ్రీ శౌరిశైశవలీల గ్రంథాన్ని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.చంద్రయ్య ఆవిష్కరించారు. తెలుగుభాషలో ఏకాక్షరి, ద్విఅక్షరి, దశాక్షరి తదితర కవిత్వానికి, ఆసు, చిత్ర కవిత్వానికి పోకూరి కాశీపతిని మించిన వారు లేరని చంద్రయ్య గుర్తు చేశారు. కాఫీ దండకాన్ని వంద సంవత్సరాల క్రితమే ఆయన అందించారని అన్నారు. ఈ సందర్భంగా పోకూరి కాశీపతి పేరిట నెలకొల్పిన పురస్కారాలను సాహితీవేత్తలు డాక్టర్ రాధశ్రీ, చింతా రామకృష్ణారావు, నూతలపాటి వెంకటరత్నశర్మలకు ప్రదానం చేసి సత్కరించారు. దర్శకుడు పులుసు సత్యానంద్, జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వేమూరి గౌరీశంకర్, కార్యదర్శి బెజ్జంకి జగన్నాథాచార్యులు, సమన్వయకర్త ప్రొఫెసర్ బిట్టు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కుంభ మేళాకు రావడం పూర్వ జన్మ సుకృతం

మహా కుంభ మేళాలో పుణ్యస్నానాన్ని ఆచరించడం పూర్వ జన్మ సుకృతమని నమో వందే గోమాతరం ఆలిండియా అధ్యక్షుడు పెరిక సురేశ్ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో మహా కుంభ మేళాలో స్నానమాచరించడంతో పాటు భాగవత్ పారాయణం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనంతశ్రీ విభూషిత్ శంకరాచార్య స్వామి స్వరూపానంద సరస్వతి ఆశీర్వాదం తీసుకున్నామని తెలిపారు. గంగ, యమున, సరస్వతి నదుల సంగమం ప్రాంతంలో జరుగుతున్న మహా కుంభ మేళాకు దేశ, విదేశాల నుంచి దాదాపు 45 కోట్ల ప్రజలు హాజరవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కనీ విని ఎరగని రీతిలో ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు.

– అబిడ్స్/ కాచిగూడ, జనవరి 27

అవార్డుల ప్రదానం

అవార్డులు అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, విశ్వేశ్వరరెడ్డి, శైలజకిరణ్

రవీంద్రభారతి, జనవరి 27: మహారాష్ట్రంలో ఉన్న తెలుగువారికోసం ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర విశేషంగా కృషిచేస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. సోమవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్స్ ఆఫ్ మహారాష్ట్ర ఆధ్వర్యంలో పలువురికి ఆవార్డుల ప్రదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, గౌరవ అతిథుధులుగా ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, మార్గదర్శి చిట్‌ఫండ్ ఎండీ శైలజ కిరణ్, సినీనటుడు సాయికుమార్ హాజరై పలువురికి అవార్డులను ప్రదానం చేశారు. టీఏఎంసీసీఐ అధ్యక్షుడు గంజి జగన్‌బాబు, సెక్రటరీ అశోక్, ట్రెజరర్ సుభాష్, జీవన్‌లాల్, గురువరెడ్డి, బీజేపీ నాయకులు ప్రేమేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

29న 'మాతృభూ